జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, 25, జులై 2024 | 8 పేజీలు

## గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయాలి




2లో..



# ఆర్ఎంపిలపై ప్రభుత్వ ఆంక్షలు

### డాక్టర్, క్లినిక్ బోర్డులను తీసేయాలి
### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 24 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లాలో ఆర్.ఎం.పి పిఎంపీలు డాక్టర్ అని బోర్డులు క్లినిక్ లు పెట్టకూడదని ప్రభుత్వ ఆదేశాలను ఎవరు ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కార్యాలయంలో జిల్లాలోని ఆర్.యం.పిల అసోసియేషన్ సభ్యులతో ప్రమోద్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.యం.పి. లు వారి పేర్ల ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదని క్లీనిక్ లేదా హాస్పిటల్ అని సైన్ బోర్డ్ పెట్టకూడదు అన్నారు. మెడికల్ షాపులు ల్యాబ్ లు నిర్వహించరాదని ప్రిస్క్రిప్షన్ రాయడానికి వారికి ఎలాంటి అర్హత లేదు అన్నారు. ఐవి ఫ్లూయిడ్స్ పెట్టకూడదని యాంటి బయాటిక్స్ లాంటివి మందులు ఇవ్వకూడదని ఆదేశించారు. వారు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి అని లేనిచో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డా కెవి సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి, శ్రీ యస్. వెంకటేశ్వర్లు, ఆర్.యం.పి.అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ టి. శ్రీనివాస మూర్తి సభ్యులు శ్రీ యస్. రవీందర్ రెడ్డి, శ్రీ ఎ. కనకయ్య, శ్రీ టి. శంకర్, శ్రీ యం. సదానందం, శ్రీ కె.వి.చారి తదితరులు పాల్గోన్నారు.



## మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల ప్రతినిధి : జులై 24 ( ప్రజాజ్యోతి ) :** రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం రోజున మెట్ పల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ప్రతి రోజు ఎన్ని ఓ.పి.లు చూస్తున్నారు అని డేటానీ అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వైద్య సేవలను, ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు. వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్-రే, కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, శుభ్రమైన మంచినీరు అందిస్తున్నారా, రోగులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని వైద్యులకు సూచించారు.

2లో..



# గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయాలి

**ఇబ్బందులను అధిగమించాలి..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష**




**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్ అధికారులు ఎస్డీసీతో భూసేకరణ పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో భూసేకరణ పనులు ఎంతవరకు వచ్చాయి. ఇంకా ఎన్ని ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది. ఎప్పటి వరకు పూర్తి చేస్తారు.. ఇబ్బందులు ఉన్నచోట తీసుకుంటున్న చర్యలు ఏంటి అని అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూసేకరణ పై పలు అంశాలను దిశా నిర్దేశం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులు చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు ఎక్కడ ఎలాంటి జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్న చోట అధికారులు వెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ భూసేకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ మేరకు అధికారులు భూసేకరణ పూర్తి చేసి త్వరగా పనులు చేపట్టేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, ఎల్ఎండి ఈఎంసి శంకర్, ఎల్ఎండి ఎస్ ఈ శివకుమార్, ఎస్ డి సి కిరణ్ ప్రకాష్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

## విజయవంతంగా విద్యా వారోత్సవాలు



**కొడిమ్యాల,జులై 24,(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ నిర్వహిస్తున్న శిక్ష సప్తాహ విద్యా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని జెడ్ పి ఉన్నత పాఠశాలలో మూడో రోజు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించినట్లు ఫిజికల్ డైరెక్టర్ రాజమల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు విజయేంద్ర హాజరై మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు మన్మథ రెడ్డి, అంజయ్య, క్రాంతి కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలు




**తంగళ్ళపల్లి జులై 24 (ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ.. ఉదయాన్నే మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం మండెపల్లి ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో వృద్ధులతో కలిసి భారీ కేక్ కట్ చేయడం జరిగిందన్నారు. వారికి పండ్లు పంపిణీ చేసి, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న, మాజీ ఎంపీపీలు పడిగెల మానస రాజు, పూసపల్లి సరస్వతి, ఏఎంసి మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గణప మదన్ రెడ్డి, మాజీ సర్పంచులు గణప శివ జ్యోతి, వలగొండ వేణుగోపాల్ రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ సద్ద రోజా, కందుకూరి రామ గౌడ్, క్యారం జగత్, భానుమూర్తి, తిరుపతి, రమేష్, విజయ్, బుస్స లింగం, ముత్యం రెడ్డి, బండి జగన్, జంగపల్లి బిక్షపతి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక,సామాజిక అభివృద్ధికై మహిళా శక్తి పథకము






**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి**

**- మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి**

**జగిత్యాల ప్రతినిధి : జులై 24 ( ప్రజాజ్యోతి ) :** జగిత్యాల మున్సిపల్ సమావేశ మందిరం యందు బుధవారం రోజున మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు మహిళా సంఘ సభ్యులతో మహిళా శక్తి కార్యక్రమముపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత అందిస్తామని అన్నారు. మహిళా క్యాంటీన్లతోపాటు స్త్రీనిధి లింకేజ్, బ్యాంకులింకేజ్ ల ద్వారా నిధులు సమకూర్చి మహిళలు ఆర్థకంగా ఎదిగేందుకు రుణసదు పాయం కల్పిస్తామన్నారు. రాబోయే సం,,లో ఒక 11 కోట్ల రుణ సదుపాయము కల్పించాలని, ఇట్టివి వ్యాపారాభివృద్ధి కోసం వినియోగించుకోవాలని, మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని, సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించాలని, వడ్డీ లేని రుణాలపై అవగాహన కల్పించాలని, ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి 2 లక్షల భీమా సౌకర్యం (స్త్రీనిధి), ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ప్రమాద భీమా 10 లక్షలు, వ్యాపారమునకు సంబంధించి నైపుణ్యాలను, మార్కెటింగ్, బ్రాండింగ్ డెవలప్ చేయుట, అమ్మ ఆదర్శ స్కూల్ లలో వి.ఓ ప్రెసిడెంట్ ద్వారా స్కూల్ బిల్డింగ్ రిపేర్లు చేయించడం, మౌళిక సదుపాయాలకు సంబంధించిన పనులు చేయించడం, స్కూల్ యూనిఫామ్స్ మరియు అంగన్వాడి పిల్లల యూనిఫామ్స్ ,ఇతర ప్రైవేట్ కంపెనీల ఉద్యోగుల యూనిఫామ్స్ మరియు ప్రభుత్వ ఉద్యోగుల యూనిఫామ్స్ ను స్వయం సహాయక సంఘ మహిళల ద్వారా కుట్టించడం, ద్వాక్రా బజార్లు ద్వారా మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, మీసేవా సెంటర్లు (బ్యాంకింగ్ జనరల్ లావాదేవీలు,%ాం+% ల ఆర్థిక లావాదేవీలు), జిల్లా కు ఒక క్యాంటీన్ (ప్రభుత్వ ఆసుపత్రి ) మహిళలచే నిర్వహించేల చేయడం, ఫుడ్ సెక్టార్/ నాన్ ఫాం సెక్టార్ లో మహిళలను మహిళా శక్తి పరిధిలోకి తీసుకురావాలని, సర్వీస్ సెక్టార్ లలో బ్యాంకు మిత్ర, పశుమిత్ర, కృషి మిత్ర లను గుర్తించి శిక్షణ ఇచ్చి సంబంధిత రంగాలను నిర్వహించేలా చేయడం వంటివి చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమములో జెడ్.పి సి.ఈ.ఓ రఘువరన్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మెప్మా ఎ.ఓ శ్రీనివాస్ గౌడ్, డి.యం.సి సునీత, టి.యం.సి రజిత, మెప్మా రిసోర్స్ పర్సన్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండ

**తన చదువు పూర్తి అయ్యే వరకు ఆర్థిక సహాయం అందించాలని సీఎంఓ ఆదేశాలు..**

**ఉన్నత విద్యాభ్యాసానికి తొలగిన అడ్డంకులు...**

**సిరిసిల్ల:జులై 24(ప్రజా జ్యోతి):** ఐఐటీ పాట్నాలో సీటు సాధించిన పేద విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. తన చదువు పూర్తి అయ్యే దాకా ఆర్థిక సహాయం అందించాలని సీఎంఓ ఆదేశాలు జారీ చేసింది. ఉన్నత విద్యాభ్యాసానికి అడ్డంకులు తొలగిపోయాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గోనే నాయక్ తండాకు చెందిన బదావత్ రాములు సరోజ దంపతులకు ముగ్గురు కూతుర్లు. ఇద్దరు డిగ్రీ పూర్తి చేసి, వ్యవసాయ పనుల్లో సహాయ పడుతున్నారు. మూడో కూతురు మధులత జేఈఈ మెయిన్ లో ప్రతిభ చూపి ఎస్టీ కేటగిరిలో 824వ ర్యాంక్ సాధించారు. పాట్నా ఐఐటీ లో సీట్ వచ్చింది. అయితే రూ. 3 లక్షల ఫీజు చెల్లించలేని స్థితిలో ఉంది. ఆమె ఆర్థిక ఇబ్బందులను మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఓ దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ విద్యార్థినిని హైదరాబాద్ పిలిపించారు. ఆమెకు చదువు పూర్తి చేసేందుకు కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ నుంచి నిధులు అందించనున్నారు. ఆ విద్యార్థినిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఆమె చదువుల్లో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తదితరులకు మధులత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా మడేళేశ్వర స్వామి,వీరమ్మ బోనాల జాతర

**200 బోనాలతో పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు**

**పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**జగిత్యాల ప్రతినిధి : జులై 24 ( ప్రజాజ్యోతి ) :** అంగరంగ వైభవంగా జగిత్యాల పట్టణం లో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మడేళేశ్వర స్వామి,వీరమ్మ బోనాల జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దాదాపు 200 బోనాలతో మహిళలు బీట్ బజార్ నుండి కొత్త బస్టాండ్, టవర్ సర్కిల్ మీదుగా మంచినీళ్ల భావివద్ద గల వీరమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించారు ఈ కార్యక్రమం లో పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బోనాల పండగని అంగరంగ వైభవంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఇంత ఘనంగా నిర్వహించటం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ సంప్రదాయ పండగ అయినటువంటి బోనాల ఉత్సవాలను ఆషాడమాసం లో జరుపుకుంటారని, బోనం అంటే భోజనం అని అర్థం ఆ బోనాన్ని ఆషాడమాసంలో అమ్మవారికి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తున్న సంప్రదాయం అని వర్షాలు సంవృద్ధిగా కురవాలని,కుటుంబంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ బోనాల పండగ జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ శ్రీకాంత్, రజక సంఘం అధ్యక్షులు బోరగల్ల దేవరాజ్, ఉపాధ్యక్షులు మాతులాపురం హన్మండ్లు, కార్యదర్శి మరిపెల్లి శ్రీనివాస్, కోశాధికారి బండపెల్లి రాజ్ కుమార్,పెద్దమనుషులు రాజగంగారాం,గంగారాం, తిరుపతి, గంగాధర్, శ్రీనివాస్, రాజేశం, రాజు, శ్రీనివాస్, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





# ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

## ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్ జూలై 24 (ప్రజా జ్యోతి)** నిత్యం మనం పోషకాలతో ఉన్న ఆహారం తీసుకుంటేనే జీవన మనుగడ కొనసాగుతుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు హెల్తీ ఫుడ్, ఆన్ హెల్తీఫుడ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మన పూర్వీకులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వందేళ్లు జీవించారని ఈ కాలంలో కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల ఆయుషు తగ్గిపోతుందన్నారు. ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే మానవ మనుగడకు ప్రమాదం తప్పదన్నారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు అన్ హెల్తీ ఫుడ్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించడంతో






విద్యార్థుల్లో చైతన్యం వెల్లి విరుస్తుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు తీసుకునే పౌష్టికాహారంతో ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. విద్యార్థులు ఎక్కువగా జంక్ ఫుడ్ లకు అలవాటు పడుతూ తమ ఆరోగ్యాలను కాపాడుకోలేక అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థులు చిన్నతనంలోనే కళ్లద్దాలను వాడుతున్నారని, ఉబకాయంతో ఎంతోమంది విద్యార్థులు బాధపడుతున్న సంఘటనలు రోజురోజుకు పెరిగి పోతున్నారని తెలిపారు. మనం తీసుకునే ఆహారం విషయంలో ప్రజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు విద్యార్థులకు రోజూ అరటి పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషక పదార్థాలను అందించాలని కుర్కురేలు ఐస్ క్రీములు, చాక్లెట్లతో పాటు జంక్ ఫుడ్ లకు దూరంగా ఉంచాలని కోరారు. అనంతరం విద్యార్థులు వివిధ వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

# రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

## సింగరేణి ఆర్జీవన్ జిఎం శ్రీనివాస్

**గోదావరిఖని , జులై 24 (ప్రజాజ్యోతి)**

సింగరేణి అధికారులు కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని చింతల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆర్.జి. 1జి.డి.కే ఓసి 5 లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటిన్ (హెచ్ఈసి హెచ్) హెచ్.ఈ.ఎం.ఎం వాషింగ్ పాయింట్ లను ఆర్.జి. 1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ సిఅండ్ ఏం డి ఎన్. బలరాం కార్మికుల సంక్షేమం కోసం జిడికే ఓసి 5ఉద్యోగుల కోసం పాత క్యాంటిన్ ను ఆధునీకరించామని, సుమారు రూ.13 లక్షల వ్యయంతో క్యాంటిన్,రూ.50 లక్షల వ్యయంతో హెచ్.ఈ.ఎం.ఎం వాషింగ్ పాయింట్ ను ప్రారంభించినట్లు జయం చెప్పారు.డంపర్లు, డోజర్లు, శావేల్స్ తదితర భారీ వాహనాలను చేసేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను జి.డి.కే ఓసి5 ప్రతి నెల 100 శాతం సాదిస్తుందని, ఇదే స్ఫూర్తితో అందరు కలిసి కట్టుగా రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాదించాలని



సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ప్రాజెక్ట్ అధికారి చంద్ర శేఖర్, మేనేజర్లు రామస్వామి,అనిల్ గబాలే, సేఫ్టి అధికారి పోనోగోటి శ్రీనివాస్, డిజీ.ఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్,సివిల్ ఏజిఎం నాగేశ్వర్ రావు,డి.వై.ఎస్.సి వరప్రసాద్,ఫిట్ సెక్రటరి ప్రభు దాస్,పిట్ ఇంజనీరు ఎన్.వి. రావు పాల్గొన్నారు.

# మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

**జగిత్యాల ప్రతినిధి : జులై 24 ( ప్రజాజ్యోతి ) :**

రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.

బుధవారం రోజున మెట్ పల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ప్రతి రోజు ఎన్ని ఓ.పి.లు చూస్తున్నారు అని డేటానీ అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వైద్య సేవలను, ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు. వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్-రే, కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.





ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, శుభ్రమైన మంచినీరు అందిస్తున్నారా, రోగులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని వైద్యులకు సూచించారు. పేషేంట్లకు అందించే ఆహారం నాణ్యమైనది గా ఉందా అని వంట రూమ్ ను తనిఖీ చేసి వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషేంట్లకి ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపటిలోగా చెత్త చెదారాన్ని, పనికిరాని స్క్రాప్ ను తొలగించాలని శానిటేషన్ ఇంచార్జీని ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, డిప్యూటీ డియం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.



# ధరూర్ లోని డంపింగ్ యార్డును పరిశీలన

## టి ఆర్ నగర్ లోని ఎనిమాల్ కేర్ సెంటర్ పరిశీలన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



**జగిత్యాల ప్రతినిధి : జులై 24 ( ప్రజాజ్యోతి ) :** బుధవారం రోజున జగిత్యాల జిల్లా ధరూర్ లోని డంపింగ్ యార్డును ఆర్డీఓ మధు సుధన్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ప్రతి ఇంటి నుండి సేకరించడం జరుగుతున్నదని తెలిపారు. పొడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్డు ద్వారా క్రాప్ డీలర్లకు అమ్మాలని సూచించారు. పొడి చెత్త అనేది ప్లాస్టిక్, గాజు ఇతర భూమిలో కలవని చెత్త అని పేర్కొన్నారు. తడి చెత్త అనేది కూరగాయల వెస్ట్ అని దానితో కంపోస్టు గాని, వర్మీ కంపోస్టు గాని తయారు చేయించాలని తెలిపారు. డంపింగ్ యార్డును ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని అధికారులని ఆదేశించారు.అనంతరం జిల్లాలో వీధి కుక్కల బెడద తగ్గించుటలో భాగంగా టీ.ఆర్ నగర్ జగిత్యాల లో నిర్మించిన ఎనిమల్ కేర్ సెంటర్ ను సందర్శించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెంటర్ పనులు త్వరితగతిన పూర్తి చేసి బర్త్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ మధు సుధన్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్

# పడకేసిన పారిశుద్యం

## కథనానికి స్పందించిన అధికారులు



**కొడిమ్యాల, జూలై 24,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో 'పడకేసిన పారిశుధ్యం' అనే కథనం బుధవారం రోజున 'ప్రజాజ్యోతి' దినపత్రికలో వెలువడగా అధికారులు స్పందించి డ్రైనేజి క్లినింగ్,పిచ్చి చెట్లు తొలగించడం పారిశుధ్య నిర్వహణ మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కొడిమ్యాల,జూలై 24,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు బారాసా అధ్యక్షుడు పులి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రైతు బంధు అధ్యక్షుడు అంకం రాజేశం,పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి,యువజన సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ఆనందం తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం





**(ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట జూలై 24**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణ ఆంధ్ర విడిపోయినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆంధ్రకు నెరవేర్చినప్పుడు తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గాని స్టీల్ ప్లాంట్లకు గాని నిధులు విడుదల చేయలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను కూడా పట్టించుకోలేదన్నారు. ఆంధ్రలో వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇస్తే తెలంగాణలో ఒక్క జిల్లాకు కూడా నిధులు ఇవ్వలేదన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ పేరే లేదన్నారు. 8 మంది ఎంపీలను గెలిపించిన తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వకపోవడం బిజెపి దివాలా కోరుతనానికినిదర్శనం అన్నారు. మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ ఏం ముఖం పెట్టుకొని తెలంగాణ ప్రజలకు సమాధానం ఇస్తారని అన్నారు.స్థానిక ఎన్నికలలో ప్రజలు బిజెపి కార్యకర్తలకు నాయకులకు గుణపాఠం చెప్తారని అన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన గుర్రం మహేష్ మందాటి లక్ష్మణులను సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్,జిల్లా కార్యదర్శి లింగం గౌడ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహెబ్ కిసాన్ సెల్ కార్యదర్శి వంగ మల్లారెడ్డి, మర్రి శ్రీనివాసరెడ్డి, నాయకులు ఏలూరి రాజయ్య, బండారు బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గుండాటి రామ్ రెడ్డి, సుడిద రాజేందర్, కొత్తపెల్లి దేవయ్య, చెన్ని బాబు,రవి, మిండే శ్రీనివాస్,కార్తీక్ గౌడ్,దండు శ్రీనివాస్, బాలయ్య, ఎండి ఇమామ్, నవీన్ పాల్గొన్నారు.

## వికలాంగులను అవమాన పరిచిన స్మితా సబర్వాల్ ని వెంటనే డిస్మిస్ చెయ్యాలి

**ఖానాపురం లక్ష్మణ్ మాదిగ**

**మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు డిమాండ్**

**ప్రజా జ్యోతి ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 24**

సకలాంగులతో పాటు వికలాంగులు కూడా సమానంగా ఉండాలని భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి సమాన హక్కుల్ని భారత రాజ్యాంగాన్ని తెలపడం జరిగిందని సమానంగా అన్ని వర్గాలకు సమానత్వంతో పని చేసే ఐఏఎస్ అధికారులలె నాని ఈ విధంగా మాట్లాడడం బాధాకరంగా ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం చెందిన మాదిగ ఎంఎస్పి అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక విద్య ఉద్యోగ సామాజిక రంగాల్లో సకలాంగుల్లో ఉండే సామర్థ్యం వికలాంగులకు కూడా సమానంగా ఉండాలని అది సాధ్యమవుతుందని వారి యొక్క ఆత్మ సైర్యాన్ని పెంపొందించే భారతదేశ సర్వీసులో ఉన్న ఐఏఎస్ అధికారి అయినా స్మిత సబర్వాల్ ఈ విధంగా మాట్లాడి వికలాంగుల సమాజాన్ని అవమానించడం సరైంది కాదని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో డిమాండ్ చేస్తున్నాము.ఆమె చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకొని బహిరంగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వికలాంగుల సమాజానికి క్షమాపణ చెప్పాలని లేనియెడల మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు.



# సుల్తానాబాద్లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్, జులై ,24 (ప్రజా జ్యోతి) :** యువతకు స్ఫూర్తి యువ నాయకులు తెలంగాణ రాష్ట్ర తొలి ఐటీ పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అని మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మాజీ ఎంపీటీసీ సూరా శ్యామ్, లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం పార్టీ శ్రేణులు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారధ్యంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించి యువతకు స్ఫూర్తినిచ్చిన నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు అని కొనియాడారు. అనేక ఐటి పరిశ్రమలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసిన మహోన్నత నేత అని కొనియాడారు వేల కోట్ల రూపాయలతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలని సంకల్పంతో పరిశ్రమలను నెలకొల్పారని అంతేకాకుండా తండ్రికి తగ్గ తనయుడిగా రాణించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి గాప్రపంచ దేశాలను సైతం మెప్పించి తెలంగాణకు పరిశ్రమలను తెచ్చిన నేత కేటీఆర్ అనిఅన్నారు. ముందు ముందు యువతకు స్ఫూర్తిగా నిలిచి రానున్న రోజుల్లో మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటూ



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటున అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీపీ పాల రామా రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపెల్లి గుణపతి, రేవెల్లి తిరుపతి, పసిడ్ల సంపత్, శీలం శంకర్, గొట్టం మహేష్, సాజిద్, మమ్మద్ రఫీక్,బోయిని రాజమల్లయ్య, గందే మల్లికార్జున్, సతీష్, ఆరపల్లి రాకేష్, కాంపల్లి రాజు, బైరగోని ప్రభాకర్ గౌడ్, లతోపాటు పెద్ద సంఖ్యలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో సీనియర్ ఉపాధ్యాయులకు ప్రమోషనలలో అవకాశం ఇవ్వాలి

**జిల్లా విద్యాధికారికి వినతిపత్రం**

**అందజేసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు**

**సిరిసిల్ల జూలై 24(ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతులలో ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఒకే వ్యక్తికి మూడు పోస్టులు ప్రమోషన్లో ఆన్లైన్ ద్వారా రావడం మూలంగా ఒకే పోస్టులో జాయిన్ అవడం జరిగిందని,ఇంకా వేరే సబ్జెక్టులో మిగిలిన రెండు రోస్టర్ పాయింట్లు మిగిలిపోయాయని అట్టి రోస్టర్ పాయింట్లు నిండకుండా ఖాళీగా ఏర్పడుతుండటంతో ఈ ఏర్పడిన ఖాళీలు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు రోస్టర్ పాయింట్ ద్వారా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇట్టి అంశం మీద మిగిలిన సబ్జెక్టులో రోస్టరు కోల్పోయిన ఎస్సీ ఎస్టీలకు తిరిగి సీనియార్టీ లిస్టు ప్రకారం మిగిలిన సీనియర్ ఉపాధ్యాయులను ఇంక్లూడింగ్ చేసి లెఫ్టోవర్ వేకన్సీస్ లో ప్రమోషన్ అవకాశం కల్పించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కు ఉపాధ్యాయ సంఘాల పక్షాన బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా విద్యాధికారి సానుకూలంగా స్పందించి ఏదైనా పొరపాటు జరిగితే సవరిస్తానని తెలుపుతూ అందరికీ న్యాయం జరిగేలా పాటుపడతానని హామీ ఇచ్చారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్, జిల్లా అధ్యక్షుడు కుమ్మరి మల్లేశం,టి.ఎస్.టి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హాజు నాయక్,టి టి యు జిల్లా అధ్యక్షులు కొండికొప్పుల రవి, ఉపాధ్యాయులు తారాచంద్ నాయక్, రాజు నాయక్,మడికంటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.





# గంజాయి నిందుల అరెస్టు..

## రిమాండ్‌కు తరలింపు

**200 గ్రాముల గంజాయి, ఒక గంజాయి మొక్క స్వాధీనం**

**ఎస్సై సుధాకర్ తో వివరాలు వెల్లడించిన సిఐ మొగిలి**

**తంగళ్ళపల్లి జూలై 24 (ప్రజా జ్యోతి):** ముగ్గురు గంజాయి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సిఐ మొగిలి తెలిపారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల సర్కిల్ కార్యాలయంలో తంగళ్ళపల్లి ఎస్సై సుధాకర్ తో కలిసి వారు వివరాలు వెల్లడించారు. ఇల్లంతకుంట మండలానికి చెందిన వివేక్, వేణు అనే ఇద్దరు వ్యక్తులు గంజాయి తాగడానికి అలవాటు పడి తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన క్రాంతి వద్ద గంజాయి కొనుగోలు చేసి తాగుతున్నారని తెలిపారు. తాగగా మిగిలిన గజ్జయిని అమ్మడానికి వివేక్, వేణు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని అంబభాయ్ గుడి వద్దకు వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వారి ఇరువురుని మంగళవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 200 గ్రా. గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని విచారించగా తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన క్రాంతి వద్ద వారికి అవసరం ఉన్నప్పుడల్లా కొనుగోలు చేసి తాగగా.. మిగిలిన గంజాయి అమ్ముకుంటున్నామని తెలిపారన్నారు. వెంటనే ఎస్సై సుధాకర్ తన సిబ్బందితో మంగళవారం క్రాంతి ఇంట్లో తనిఖీ చేపట్టగా అక్రమంగా ఇంట్లోనే గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించి ఒక మొక్కను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఎవరైనా గంజాయి కి సంబంధించిన సమాచారం దయల్ 100 లేదా టాస్కోర్స్ సిఐ ఫోన్ నెంబర్ 8712656392 కి సమాచారం అందించాలని కోరారు. యువత మత్తు పదార్థాలతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లాను గంజాయి రహితంగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి, అక్రమ గంజాయి రవాణాపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించి ఉక్కు మోపుతున్నమని తెలియజేశారు. 2024 సం.రంలో ఇప్పటివరకు జిల్లాలో 47 కేసులలో 121 మందిని అదుపులోకి తీసుకుని, 31.80 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.




## డేటా మీటర్ ఏ1 ఆప్ తో భారీ స్కాం

**కోట్లలో మోసం సిరిసిల్ల వేల సంఖ్యలో బాధితులు**

**డాక్టర్లు అడ్వొకెట్లు, పోలీసులు కూడా బాధితులే...**

**సిరిసిల్ల: జూలై 24(ప్రజా జ్యోతి):** డేటా మీటర్ ఏ1 అనే ఆప్ లో ఒక్క శాతం పెట్టుబడి పెడితే మూడు రెట్లు సంపద అధికంగా వస్తుందని నమ్మిస్తారు, ఆపై మోసం చేస్తారు. వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడకు చెందిన సౌరవ్ అనే వ్యక్తి డాటా మీటర్ ఏ1అనే యాప్ లో ఎవరైనా డబ్బు పెడితే మూడు నెలల కాల వ్యవధి లోపల మూడింతలు వస్తుందని నమ్మించాడు. దాంతో సిరిసిల్లకు చెందిన కొంతమంది వ్యక్తులు ఆ యాప్ లో తమ డబ్బులు జమ చేశారు. ఆ వ్యక్తులు మరి కొంతమందికి తెలపగా, వారు సైతం డాటా మీటర్ లో డబ్బులు పెట్టుబడిగా పెట్టారు. తీరా ఇప్పుడు చూస్తే ఎవరికి డబ్బు రావడం లేదు, ఇదంతా గమనించిన బాదితులు మోసపోయామని ఇప్పుడు లబో దిబోమంటున్నారు. సిరిసిల్ల వ్యాప్తంగా దాదాపు 30 కోట్ల స్కామ్ వరకు ఉంటుందని అంచనా, ఒకే గ్రూపులో 1500 మంది ఉంటారు. ఈ గ్రూపుకు అడ్మిన్ లుగా ఎస్పీలు, సీపీ ల ఫోటోలతో కూడిన వాట్సాప్ డీపీలు ఉంటాయి. ఒక్కొక్కరు సుమారు లక్ష నుంచి పది లక్షల వరకు పెట్టుబడి పెట్టారు, గతంలో మొదటిగా పెట్టుబడి పెట్టిన వారికి టీవీలు ఇస్తామని టీవీలకు బదులుగా నగదు ఇచ్చారు. దీంతో ఈ డాటా మీటర్ ఏ1 అనే సంస్థను పూర్తిగా నమ్మి చాలామంది లక్షల్లో పెట్టుబడి పెట్టి మోసపోయారు. కొంతమంది పోలీస్ స్టేషన్ కు వెళ్ళాలంటే తమ విలువ ఎక్కడ పోతుందేమో నని భయపడుతున్నారు. మరి కొంతమంది బాధ్యతలు డబ్బు రాకపోతే ఆత్మహత్యే శరణ్యం అని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను వెంటనే కేటాయించాలి

**ఇండ్ల ను కేటాయించిన తర్వాతనే సి టైప్ క్వార్టర్స్ ను కాళీ చేయించాలి**

**బి జె పి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ బోగ శ్రావణి**

**జగిత్యాల ప్రతినిధి : జూలై 24 ( ప్రజాజ్యోతి ) :**

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ని వారి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోగ శ్రావణి మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో సీ టైప్ క్వార్టర్స్ లో దాదాపు 150 నిరుపేద కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారని,గత రెండు రోజుల క్రితం ఎస్సారెస్పీ అధికారులు వచ్చి క్వార్టర్స్ ఖాళీ చేయాలని తెలిపి వెళ్లారు,దీంతో అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారని,ఉన్నపలంగా ఖాళీ చేయడం ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున వారికి ఆరు నెలల గడువు ఇవ్వగలరని కోరుతున్నామని , కూలి పని చేస్తూ, చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వారు ఈ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్నారని,మీరు వారికి



నూక పెల్లిలో నిర్మాణం చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, పట్టణ మాజీ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్,9వ వార్డ్ కంటెస్టెడ్ కౌన్సిలర్ గడ్డల లక్ష్మి, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం పండగల నిర్వహించాలి

**నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి**

**గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 24 (ప్రజాజ్యోతి):** వనమహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో ఒక పండగల నిర్వహించాలని వివిధ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల పై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో రోడ్డు పక్కన అవకాశం ఉన్న చోట మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద గతంలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్, అటవీ ప్రాంతాలలో నాటిన మొక్కలను పరిశీలించి, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని,



సీజనల్ వ్యాధులను నియంత్రణకు పటిష్టంగా పారిశుధ్య నిర్వహణ అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వైద్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఫీవర్ సర్వే నిర్వహించి తీరని వ్యాధి లక్షణాలు గల వారిని ముందుగానే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు శ్రీకాంత్, మల్లికార్జున్, వెంకటేష్, మల్లికార్జున్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె రవీందర్, వైద్య అధికారులు ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**సిరిసిల్ల: జిల్లా 24 (ప్రజా జ్యోతి)**

సిరిసిల్ల పట్టణంలో 24 వ వార్డ్ రాజీవ్ నగర్ లో కౌన్సిలర్ బుర్ర లక్ష్మి శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించడం జరిగింది. వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని , నేతన్న లకు చేతి నిండా పని దొరకాలని ఆ పోచమ్మ తల్లికి ఎడ్ల బండి , రాట్నం బోనాలతో పాటు సమర్పించామని అందరినీ చల్లగా చూడమని కోరుకున్నట్లు బుర్ర లక్ష్మి శంకరయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్ గౌడ్ , వంతదుపుల రాము నరేష్, గౌతం, అజయ్, రాము, కుమార్, మల్లేశం గ్రామ యువకులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న మున్సిపల్ ఉద్యోగులకు సన్మానం

**జమ్మికుంట,జూలై 24 (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బదిలీలో భాగంగా బుధవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పలువురు ఉద్యోగులను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు బుధవారం ఘనంగా సన్మానించారు. ఇక్కడ పనిచేసిన మున్సిపల్ మేనేజర్ భూపాలరెడ్డి హుజురాబాద్ మున్సిపాలిటీకి బదిలీ కాగా, సిరిసిల్ల మున్సిపాలిటీలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న రాజిరెడ్డి జమ్మికుంట మెనేజర్ గా మున్సిపాలిటీకి బదిలీ కాగా, వారితో పాటు బదిలీ అయిన అకౌంటెంట్ విమల, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్, భవర్ సింగ్, బిల్ కలెక్టర్ పాతకాల సంపత్, రామగిరి బాలా గంగాధర్ తిలక్ లు బదిలీ కాగా వారిని ఘనంగా సన్మానించారు. బదిలీల్లో జమ్మికుంట మున్సిపాలిటీకి వచ్చిన వారిని మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్ర్యమంలో ఏఈ వరుణ్ సార్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ సార్, వాణి మేడం, హెల్త్ అసిస్టెంట్ మహేష్ సార్ లతో పాటు మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల: జూలై 24 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మనాల అడ్డబోర్ తండా గ్రామానికి చెందిన అజ్మీరా కిషన్ అనే వ్యక్తి తన ఇద్దరి స్నేహితులతో ఆర్మేనియం దేశంలో లక్షల్లో జీతాలతో ఉపాధి,ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,అమాయక ప్రజలకు వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి గల్ఫ్ దేశాలకు పంపకుండా మోసాలకు పాల్పడుతున్నా అజ్మీరా కిషన్ ను అరెస్ట్ చేసినట్టు జిల్లా ఎస్పీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం అజ్మీరా కిషన్ అనే వ్యక్తి మానాల కు చెందిన కోల కృష్ణం రాజు అనే వ్యక్తి ని ఉపాధి నిమిత్తం అర్మేనియా అక్కడి నుండి రష్యా దేశానికి పంపిస్తా అని నెలకు లక్ష జీతం వస్తుంది అని మాయమాటలు చెప్పి అర్మేనియా దేశానికి పంపించడానికి 4,50,000/- రూపాయలు ఖర్చు అవుతుందని అవి కట్టిన నెల రోజుల లోపు అర్మేనియా దేశానికి పంపిస్తా చెప్పగా, అదేవిధంగా పెగ్గెర్ల కి చెందిన తేలు రంజిత్ అనే వ్యక్తి వద్ద 7,50,00/-, మెట్పల్లి కి చెందిన గరిపెల్లి శశిధర్ వద్ద 6,50,000/- నరేష్ అంబారిపేట వద్ద 4,70,000/- ఆత్మకూరు కి చెందిన పుప్పాల సందీప్ వద్ద 7,50,000/- ముత్రిమాడు కి చెందిన అమరకొండా అనిల్ వద్ద 4,30,000/- మల్లేష్ వద్ద 4,50,000/- , మెట్పల్లి కి.చెందిన గుంటుగా రాజేష్ వద్ద 2,50,000/- తీసుకొని వారికి విసిట్ విజాలు ఇచ్చి ఆర్మేనియం దేశం పంపి అక్కడ మూడు నెలలు ఉంచుకొని ఎలాంటి పని చూపించకుండా ,అక్కడ ఎలాంటి వసతులు కల్పించకుండా అజ్మీర కిషన్, సేపూరి తిరుపతి , కాల్వ ఉమా మహేష్ అను ముగ్గురు వ్యక్తులు మోసాలకు పాల్పడగా కోల కృష్ణం రాజు పిర్యాదు మేరకు రుద్రంగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అజ్మీర కిషన్ అరెస్ట్ చేయడం జరిగిందని, మిగతా ఇద్దరిని త్వరలో పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల జిల్లాలో అజ్మీరా కిషన్, సేపూరి తిరుపతి , కాల్వ ఉమా మహేష్ చేతిలో మోసపోయిన బాధితులు 60 కి పైగా ఉన్నారని వారు మీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేయాలని తెలిపారు. ఉపాది నిమిత్తం గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలన్నారు.ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు తమ వైఖరి మార్చుకోకపోతే కఠిన చర్యలు చేపడుతం అని హెచ్చరించారు.గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ 8712656411 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించవచ్చని సూచించారు.

# ఆర్ఎఫ్సిఎల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**విజిలెన్సు కమిషన్ కు పిర్యాదు చేస్తాం**

**మజ్దూర్ యూనియన్ నాయకులు అంబటి**

**గోదావరిఖని , జులై 24 (ప్రజాజ్యోతి) :** ఆర్ ఎఫ్ సి ఎల్ వరుస ప్రమాదాలకు కారకులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని అర్ ఎఫ్ సీ ఎల్ మజ్దూర్ యూనియన్ నాయకులు అంబటి నరేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఎరువుల కర్మాగారంలో బుధవారం తెల్లవారు జామున జూల లిఫ్టర్ తెగి పడిన ప్రమాద సంఘటన స్థలంలో కార్మికులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ఇది ముమ్మాటికి మెకానికల్ డి జి ఎం రమేష్ ఠాకూర్ , సివిల్ డి జి ఎం విఠల్ కుమార్, రక్షణ అధికారి విజయ్ ఉద్దేశ పూర్వక నిర్లక్షమేనని ఆరోపించారు.ఇటీవల కాలంలో అనేక ప్రమాదాలు కర్మాగారం లో జరుగుతున్నాయని దీనికి డెప్యూటేషన్ పై లాంగ్ స్టాండింగ్ లో ఉన్న అధికారులు మెకానికల్ జి ఎం రమేష్ ఠాకూర్ , సివిల్ డి జి ఎం విఠల్ కుమార్ ల అవినీతి మయమైన ఉద్దేశ పూర్వక నిర్లక్ష్యం వల్ల పరిశ్రమ ఉనికికి ప్రమాదం కలుగనుందని, కార్మికుల ప్రాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అధికారులపై ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్నప్పటికి వారిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వెంటనే వారి పై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని లేని పక్షంలో ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా నిరసన కార్యక్రమాలు చేపడతామని, అవసరమైతే విజిలెన్స్ కమిషన్,తో పాటు మినిస్ట్రీ ఆఫ్ ఫెర్టిలైజర్స్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



# ఘనంగా ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ముస్తాబాద్ జూలై 24(ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు మరియు పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మాజీ జెడ్పి కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా,మాజీ ఏఎంసీ చైర్మన్ అక్క రాజు శ్రీనివాస్,మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్లు శీలం జానబాయి,యాది మల్లేష్, మాజీ సర్పంచ్ గాండ్ల సుమతి,నల్ల



నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మెంగని బాలలక్ష్మి,మాజీ ఎంపీటీసీ కంచం మంజుల, మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి,మెంగని స్వర్ణలత, శీలం స్వామి,భరత్, మనోహర్,కోడే శ్రీనివాస్, జాంగిర్,బిఆర్ఎస్వి నాయకులు నవాజ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ సిఐ ని కలిసిన ఓయూ జేఏసీ చైర్మన్ తిరుపతి



**సిరిసిల్ల:జూలై 24(ప్రజా జ్యోతి):** సిరిసిల్ల రూరల్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన మొగిలి ని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడంలో తెలంగాణ పోలీసులు ఎప్పుడు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాను, శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం పట్ల సవతి తల్లి ప్రేమను కూడా చూపించలేని నరేంద్ర మోడీ ప్రభుత్వం






**కళ్ళుండి చూడలేని కబోదిల్లా వ్యవహరిస్తున్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లు బిజెపి ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలి. సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ సీపీఐ ఆధ్వంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం. పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసే విధంగా ఉందని, తెలంగాణ పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను కూడా చూపించడం లేదని, తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు కళ్ళుండి చూడలేని కబోదిల్లా వ్యవహరిస్తున్నారని, రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి పూర్తి బాధ్యత వహిస్తూ బండి సంజయ్ కిషన్ రెడ్డి లతో పాటు రాష్ట్రానికి చెందిన బిజెపి పార్లమెంట్ సభ్యులు తక్షణమే రాజీనామా చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి డిమాండ్ చేశారు. బడ్జెట్లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తా వద్ద నిరసన తెలిపి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయకుండా,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధినీ తుంగలో తొక్కి ఏమాత్రం నిధులు కేటాయించకుండా తీరని అన్యాయం చేసారని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కరీంనగర్ కు ఐఐటీ లాంటి వాటి ఊసే ఎత్తలేదని, రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు ఉండగా అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉండి కూడా ఎలాంటి ఉపయోగం లేదని, కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా రెండుసార్లు ఎన్నికై కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ కు ఐఐఐ టి తీసుకురావడంలో పూర్తిగా విఫలం చెందారని, తెలంగాణ అభివృద్ధి కోసం బ్రహ్మాండంగా నిధులు కేటాయించామని ట్విట్టర్ లో పేర్కొనడం సిగ్గుచేటని, కరీంనగర్ అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తీసుకొచ్చావో బహిర్గతం చేయాలని నూతన రైల్వే మార్గాలకు ఏమైనా నిధులు కేటాయింప చేసావా? కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడిచే విధంగా ఏమైనా ప్రయత్నాలు చేసావా? విభజన హామీల అమలుపై ఏమైనా మాట్లాడవా అని వెంకటస్వామి ప్రశ్నించారు. బీహార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎంపీల మద్దతుతో ఎన్డీయే ప్రభుత్వం కొనసాగుతుందని ఆ ఎంపీ లకు తలొగ్గి ఆ రాష్ట్రాలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించావని ప్రజలకు అర్థమవుతుందని, తెలంగాణ అభివృద్ధికి కృషి చేయకుండా ఉండడానికేనా కిషన్ రెడ్డి,బండి సంజయ్ లను ప్రజలు పార్లమెంటుకు పంపింది రాష్ట్ర అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన బిజెపి,ఎన్ డి ఏ ప్రభుత్వ వైఖరి పట్ల ప్రజలు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు ప్రశ్నించాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బు యాదవ్, పైడిపల్లి రాజు,కిన్నెర మల్లవ్వ, బోనగిరి మహేందర్,నలువాల సదానందం,నాయకులు న్యాలపట్ల రాజు, చెంచల మురళీ,సాయవేని రాజమల్లు,తంగెళ్ళ సంపత్ , మామిడిపెల్లి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



**ముస్తాబాద్ జూలై 24(ప్రజాజ్యోతి):** ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం వెంకట్రావు పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 24/7/2024 రోజున ఉదయం 8 గంటలకు వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ఎనగంటి రేఖ భర్త ఆంజనేయులు అను ఆమె తన భర్త ఎనగంటి ఆంజనేయులు యొక్క వరకట్న వేధింపులు భరించలేక తన ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయినదని మృతురాలికి కొడుకు సాత్విక్ ఐదు సంవత్సరాలు కూతురు హారిక మూడు సంవత్సరాలు సంతానం కలరని, మృతురాలు తల్లి బొంధుగుల శాంతవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు పూర్తిస్థాయి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**జగిత్యాల ప్రతినిధి : జూలై 24 ( ప్రజాజ్యోతి ) :** భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలను దృష్టిలో ఉంచుకొని బుధవారం రోజున జిల్లా నాయకులు రాంబాబు, దేవదాసు జగిత్యాల అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అనిల్ కదం కి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులకు అందవలసిన క్లైములను సకాలంలో అందే విధంగా చూడాలని అలాగే క్లైమ్ల సందర్భంలో తంబు లేకుండా గతంలో లాగానే నడిపించాలని అదేవిధంగా మరణించిన భవన నిర్మాణ కార్మికులకు 10 లక్షల రూపాయలు అందే విధంగా చట్టంలో మార్పు తీసుకురావాలని గతంలో సెసు ఒక శాతం ఉంటే దాన్ని రెండు శాతం కు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రస్థాయిలో దీనికి సంబంధించి ఉద్యమిస్తాము అని అన్నారు.



# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 13వ వర్ధంతి వేడుకలు

- **తాత ఆశయాలను కొనసాగిస్తా.**
- **వర్ధంతి సందర్భంగా మహిళా ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత.**
- **నిరుపేద విద్యార్థినిని ఎంబిబిఎస్ చదివిస్తున్న ప్రణవ్.**

**జమ్మికుంట, జూలై24( ప్రజా జ్యోతి):** రాజకీయ దురంధరుడు,స్నేహశీలి మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వరరావు ఆశలను కొనసాగించడమే తన లక్ష్యమని,వారసత్వంగా వచ్చిన ప్రజల ప్రేమాభిమానలు పొంది వారికి సేవ చేస్తాననీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు స్వర్గీయ వొడితల రాజేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు,మానకొండూర్ మాజీ శాసన సభ్యుడు ఆరపల్లి మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వారికి లేదనకుండా సహాయం చేయడమే కాకుండా,పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ.నరసింహరావు కు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేశారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ మహిళా పాఠశాలకు ఉచితంగా వాటర్ ప్యూరిఫైర్ అందించారు. తన స్వగ్రామమైన సింగపూర్ కు చెందిన నిరుపేద అమ్మాయి వేల్పుకొండ సంజీవని గత సంవత్సరం ఎంబిబిఎస్ లో మంచి ఉత్తీర్ణత సాధించగా సిద్దిపేట గవర్నమెంట్ కాలేజీలో సీటు వచ్చింది. తాత పేరు మీద విద్యకు అవసరం అయ్యే అన్ని ఖర్చులను ప్రణవ్ భరిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ దవాఖానలోనీ రోగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు. విద్య,వైద్యం,పేదలకు సేవ చేయడంలో మరింత ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...





# జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో కోడం రజిత – శ్రీనివాస్

- నియోజకవర్గంలో అతిపెద్ద నామినేటెడ్ పదవి
- ఎస్సీలకు కలిసి వచ్చిన రిజర్వేషన్
- గ్రామస్థాయి నాయకులతో మంచి సంబంధాలు కల్గి ఉన్న మహిళ అధ్యక్షురాలు
- అధికారంలో లేకున్నా పార్టీ బలోపేతానికి కష్టపడ్డ నాయకురాలు

**జమ్మికుంట, జూలై24( ప్రజా జ్యోతి):**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి తనకు అన్ని అర్హతలు కలిగి ఉన్నానని తనకు ఆ పదవి కల్పిస్తే ఈ ప్రాంతం రైతులకు న్యాయం చేస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి దరఖాస్తు చేసుకున్నట్లు ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కోడం రజిత – శ్రీనివాస్ తెలిపారు..వరంగల్ వ్యవసాయ మార్కెట్ తరువాత అత్యంత ప్రాధాన్యత గల,పెద్ద వ్యవసాయ మార్కెట్ హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కాగా నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అతిపెద్ద నామినేటెడ్ పదవి.. జమ్మికుంట మార్కెట్ కమిటీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఇప్పటివరకు 3 సంవత్సరాలు గా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఖాళీగా ఉంది ..శాసనసభ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులు కేటాయించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించినప్పటికీ ఎంపీ ఎలక్షన్ కారణంగా మార్కెట్ కమిటీ సభ్యుల ను ఎంపిక చేసే విషయంలో కొంత జాప్యం చేసింది.. ఎంపీ ఎన్నికల పూర్తి కాగా వ్యవసాయ మార్కెట్ కమిటీ నామినేటెడ్ పదవులు మళ్ళీ తెరపైకి వచ్చాయి .. ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి గ్రామంలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన కోడం రజిత–శ్రీనివాస్ ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ మండలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి పార్టీ క్యాడర్ను కాపాడారు. బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెట్టినా, వారికి మనోధైర్యాన్ని కల్పించి అండగా నిలిచారు. కోడం రజిత –శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకురాలిగా, అధికారం ఉన్నా, లేకపోయినా పార్టీ కోసమే పని చేసి పార్టీ పెద్దలు చెప్పిన విధంగా మండలంలో నియోజకవర్గంలో నడుచుకున్నారు.ఇల్లందకుంట మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామస్థాయి నాయకులతో మంచి సంబంధాలు కలిగి పార్టీ బలోపేతానికి కృషి చేశారు... ఈ సందర్భంగా కోడం రజిత–శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఎస్.సి. సామాజిక వర్గానికి చెందిన మహిళ రిజర్వేషన్ అయినందున ఆ పదవి కి అన్ని రకాల అర్హతలు తనకి ఉన్నాయని విద్యావంతురాలను, కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తలుగా దంపతులం ఇద్దరం పని చేస్తున్నామని అన్నారు.. గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల సభ్యురాలిగా కొనసాగుతూ 2013 సంవత్సరం లో వార్డు సభ్యురాలిగా, 2018 సంవత్సరం లో ఇల్లందకుంట జడ్పిటిసి సభ్యురాలిగా నామినేషన్ వేశానని మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జెడ్పిటిసి పోటీ నుండి విత్ డ్రా చేసుకోవడమైనదని, 2018 సంవత్సరం లో మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 2021 సంవత్సరం నుండి ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా కొనసాగుతూ పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు శాయశక్తుల కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు పని చేసి హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగియున్నానని వీటన్నింటి పరిగణలోనికి తీసుకొని భవిష్యత్తులో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి దరఖాస్తు చేసుకోగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు..

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా

**తెలంగాణకు కేసిఆరే శ్రీరామరక్ష..**

**అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్, బిజెపిలను నిలదీస్తాం**

**హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, జూలై24( ప్రజా జ్యోతి):**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ లో ఆయన బడ్జెట్ ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఢిల్లీలో తిరుగుతూ సోషల్ మీడియాలో హెక్టిక్ డే అని పెట్టారని, హెక్టిక్ డే అని తిరుగుతూ కనీసం సెప్టిక్ ట్యాంక్ కట్టే పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ 15 వేల కోట్లు బడ్జెట్లో తీసుకువెళ్లారని, కనీసం తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తేకపోవడం సిగ్గుచేటని, తెలంగాణ ప్రజలు బిజెపికి ఎనిమిది పార్లమెంట్ సీట్లు ఇచ్చినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా గుండు సున్నా చూపించారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు పార్లమెంటు ఎన్నికల్లో చరో 8 గెలుచుకున్నప్పటికీ బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణపై వివక్ష చూపిస్తే కనీసం ఖండించకుండా ఏమి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్ కు బడ్జెట్లో అన్యాయం జరిగిందని వారి ఎంపీలు అక్కడే నిరసన తెలిపారని, తెలంగాణ ఎంపీలు మౌనం ఎందుకు పాటించారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలని తెలంగాణకు కెసిఆరే శ్రీరామరక్ష అని అన్నారు. బడ్జెట్ విషయంలో అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కచ్చితంగా కాంగ్రెస్ బిజెపి లను నిలదీస్తామని అన్నారు. ఇప్పటికైనా రెండు పార్టీల ఎంపీలు డ్రామాలు ఆపి తెలంగాణ హక్కుల కోసం కొట్లాడాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ను ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు రుణమాఫీ రెండు లక్షలు ఏకకాలంలో చేశామని పేపర్ యాడ్స్ ఇచ్చుకుంటున్న కాంగ్రెస్ను నిలదీస్తామని అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఎవరికి ఇచ్చారో చూపించాలని, లక్ష రూపాయల రుణమాఫీ లోనే చాలా మందికి రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, డాక్టర్ వివేకనంద తదితరులు పాల్గొన్నారు.

# బడుగు వర్గాల శ్రేయస్సుకు జాషువా ఎనలేని కృషి

**– మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య**

**– గుర్రం జాషువాకు ఘన నివాళులు**

**జమ్మికుంట, జూలై24( ప్రజా జ్యోతి):**

సమాజంలోని బడుగు బలహీన వర్గాల శ్రేయస్ కోసం గుఱ్ఱం జాషువా వినలేని కృషి చేశారని మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య అన్నారు. బుధవారం హుజరాబాద్ పట్టణంలో మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో విజ్ఞాన వికాస కేంద్రంలో నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జాషువా రచనలతో సమాజాన్ని జాగృతం చేసిన తీరును వివరించారు. బడుగు వర్గాల శ్రేయస్సుకు జాషువా చేసిన కృషిని జ్ఞప్తికి తెచ్చుకుని జోహార్లు అర్పించారు. జాషువా ఎన్నో పదవులు అలంకరించినా ఆయనకి కూడా అవమానాలు తప్పలేదన్నారు. ఈ కార్యక్రమంలో చౌడమల్ల నాగరాజు ఆర్ట్స్, కొంకటి స్వామి, భోగం రమేష్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, సంధ్యల వెంకన్న, సారయ్య, శ్రీనివాస్, కల్వల మల్లయ్య, మొలుగూరి ప్రభాకర్, అశోక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ బస్సులో యువకులకు దొరికిన రెండు లక్షలు



- నిజాయితీ తో పోలీసులకు అప్పగింత.
- యువకులను అభినందించిన స్థానికులు, పోలీసులు

**జమ్మికుంట, జూలై24( నినాదం న్యూస్):** పరకాల నుండి హుజూరాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సు లో కరీంనగర్ జిల్లా లోని బెజ్జంకి కి చెందిన విలసాగరం ప్రమోద్, రేగొండకు చెందిన మోర ఉదయ్ కుమార్ లు ప్రయనిస్తుండగా హుజురాబాద్ లో అందరూ దిగిన కూడా సీట్ లో ఒక బ్యాగ్ ఎవరో మర్చిపోగా గమనించిన ఉదయ్ కుమార్, ప్రమోద్ గమనించి బ్యాగ్ తెరిచి చూడగా 2 లక్షలు రూపాయలు కనిపించాయి..అయినప్పటికీ వారు దురాశ పడకుండా పరుల సొమ్ము పాము వంటిదని భావించి వెంటనే ఆ నగదు దొరికిన విషయం బస్టాండ్ లోని స్టేషన్ మాస్టర్ కి తెలిపి హుజురాబాద్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎస్సై యూనిస్ హమ్మద్ కి అప్పగించారు.. నగదు రెండు లక్షల రూపాయలు దొరికిన ఎంతో నీతి నిజాయితీతో సదరు నగదును తీసుకువెళ్లి పోలీసు స్టేషన్ లో అప్పగించిన విలసాగరం ప్రమోద్, మోర ఉదయ్ కుమార్ లను గమనించిన స్థానికులు, పోలీస్ అధికారులు అభినందించారు. ఆర్టీసీ బస్సు ఎక్కిన వ్యక్తుల టికెట్ల ఆధారంగా, సీసీ కెమెరాల ఆధారంగా సమగ్ర విచారణ జరిపి నిజమైన బాధితులు ఉంటే వారికి తిరిగి నగదును అందజేస్తామని పోలీసులు ఈ సందర్భంగా తెలిపారు.

# ఆర్ టి బిర్యానీ పాయింట్ లో ఫుడ్ ఇన్ స్పెక్టర్ తనిఖీ

- నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- నాణ్యత లేని హెూటల్స్ పై కేసులు నమోదు చేస్తాం.
- శాంపిల్స్ సేకరించిన ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత



**జమ్మికుంట,జూలై 24 (ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత బుధవారం జమ్మికుంట పట్టణంలోని హుజురాబాద్ రోడ్ లో గల ఆర్ టి బిర్యానీ పాయింట్ లో తనిఖీలు చేశారు. సదరు హెూటల్ లో బిర్యాని పై ఫిర్యాదు రాగా, జమ్మికుంటకు వచ్చి శాంపిల్స్ ను సేకరించినట్టు ఫుడ్ ఇన్ స్పెక్టర్ వెల్లడించారు. ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు శాంపిల్స్ ను టెస్టింగ్ కోసం హైదరాబాద్ కు ల్యాబ్ కు పంపించినట్టు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ఫలితాలు 25 రోజుల్లో వస్తాయని పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణంలోకి ఫుడ్ ఇన్ స్పెక్టర్ వచ్చిన విషయం తెలుసుకొని పట్టణంలోని పలు హెూటళ్లను నిర్వాహకులు మూసివేశారు... మరోసారి హెూటళ్లను విస్తృతంగా తనిఖీ చేయనున్నట్టు ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత స్పష్టం చేశారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు






**సిరిసిల్ల: జూలై 24 (ప్రజా జ్యోతి)**

సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి బర్త్డే వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అలాగే జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో గత మూడు రోజుల నుండి వస్త్ర పరిశ్రమలో ఏర్పడిన సంక్షోభం పట్ల నివారణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని అంబేద్కర్ చౌరస్తా వద్ద రిలే నిరాహార దీక్షకు కేటీఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో పార్టీ నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఉపాధి కరువై ఆత్మహత్య చేసుకున్న పవర్లూమ్స్ కార్మికులు కీ"కుడికాల నాగరాజు భార్య క లావణ్య 25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అనురాగ్ రెడ్డి సహకారంతో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జిందం కళా, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, అక్క రాజు శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, అన్నారం శ్రీనివాస్, గుల్లపెండ్లి పూర్ణచందర్, డాక్టర్ బాలి, పోచవేని సత్య ఎల్లయ్య, సిరిగిరి మురళి, చీరాల స్వాతి, గడ్డం లతా భాస్కర్, వెల్లండి దేవదాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# రేగుంట గ్రామ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడిగా మోతే రమేష్

**మల్లాపూర్ జులై 24,ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గాన్ని గ్రామ పలు సంఘాల సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా మోతె రమేష్,ఉపాధ్యక్షుడిగా కాటిపల్లి నారాయణ,ప్రధాన కార్యదర్శిగా వేములవాడ దేవరాజం, కోశాధికారిగా కత్తి నరేష్, సంయుక్త కార్యదర్శులుగా సిరికొండ మహిపాల్,ఏనుగు రాజు, ఎండి బషీర్, నేతల గంగారం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడు మోతే రమేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పాటుపడతానని తన అధ్యక్షతకు సహకరించిన కుల సంఘ సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మూడంపల్లి రమేష్, బందెల



నర్సయ్య, పడిగేలా నర్సయ్య, బక్కన్న,హనుమంతు, శంకర్, రమేష్, బ్రహ్మయ్య, సుధాకర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజారాంపల్లిలో
# కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ఎండపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని వివేకానంద చౌరస్తా( పిఎస్ఆర్ సర్కిల్) వద్ద బారాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్) జన్మదిన వేడుకలను బారాస శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజారాంపల్లి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, బారాస గ్రామ శాఖ అధ్యక్షుడు రేండ్ల కృష్ణ, నాయకులు అల్లే వెంకటేష్ యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చింతల తిరుపతి, మల్లేశం గౌడ్, పడిదం వెంకటేష్, గాదె భాస్కర్,నరేష్ లతోపాటు బారాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడి

## ఏడుగురు అరెస్టెండు



**బైక్ లు ఏడు మొబైల్ ఫోన్స్ 9,500/రూ నగదు స్వాధీనం సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ.సిరిసిల్ల: జూలై 24 (ప్రజా జ్యోతి)** సిరిసిల్ల పట్టణంలో అంబిక నగర్ లో కొంతమంది ఇంట్లో డబ్బులు పందెం పెట్టుకుని రహస్యంగా పేకాట ఆడుతున్నారు అనే పక్కా సమాచారం మేరకు బుధవారం రాత్రి సమయంలో పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి చేసి పేకాట ఆడుతున్న 07 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 9,500/-రూపాయల నగదు,07 మొబైల్ ఫోన్స్,రెండు ద్విచక్ర వాహనలు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ. సులభ సంపాదనకు అలవాటుపడి కొంతమంది ఈ విధంగా చెడు వ్యసనాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతు ఆభరణాలు, వాహనాలను తాకట్టు పెడుతూ కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నా,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిత్యం పోలీస్ ల ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిరహిస్తామని ఎవరైన, గ్యాంబ్లింగ్, బెట్టింగులకు కానీ, పేకాట వంటి జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. మీ ప్రాంతంలో ఇటువంటివి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నవి తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ వారికి లేదా డయల్100 కి సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.

# సంపత్ ఎదగుదలను జీర్ణించుకోలేకనే తప్పుడు ఆరోపణలు

– తిప్పారపు సంపత్ పై కుట్రలు చేయడం సరికాదు

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రిటైర్డ్ సీఐ దాసరి భూమయ్య



**జమ్మికుంట, జూలై24( ప్రజా జ్యోతి):** నాగార్జున డైరీ విషయంలో డైరీ యాజమాన్యం కాంగ్రెస్ పార్టీ తో పాటు రాష్ట్ర నాయకుడు తిప్పారపు సంపత్ పై సోషల్ మీడియాలో చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని, ఆధారాలుంటే కేసులు పెట్టాలని కాంగ్రెస్ నాయకుడు దాసరి భూమయ్య అన్నారు. బుధవారం హుజరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జున డైరీ పాల ఉత్పత్తులపై కొన్ని అనుమానాలు ఉన్నాయని అధికారులకు వినతి పత్రం ఇచ్చింది నిజమేనని, సంపత్ ఎక్కడ కూడా పైసలు డిమాండ్ చేసింది లేదన్నారు. ఇటీవల నాగార్జున డైరీ యాజమాన్యంతో పాటు సంపత్ కూడా తన వద్దకు వచ్చారని డైరీ పాల తయారీ విషయంలో ఇరువురి మధ్య బాధ ప్రతివాదనలు జరిగాయి తప్పా డబ్బులు ఇవ్వాలనే డిమాండ్ రాలేదన్నారు. గతంలో నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు సంపత్ పై అక్రమ కేసులు పెట్టారని తన సమక్షంలో ఆవేదనకు లోనయ్యారని అన్నారు. 11 మందిపై కేసులు పెట్టడంతో తమలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోయారని చెప్పుకొచ్చారన్నారు. డైరీలో పాల ఉత్పత్తులు సక్రమంగా జరగడం లేదని పిల్లలు తాగుతారు కనుక తయారీ విషయంలోనే మాకు కొన్ని అనుమానాలు ఉన్నాయని సంపత్ ప్రశ్నించారన్నారు. ఇరువురి మధ్యలో ఎలాంటి డబ్బుల ప్రసక్తి రాలేదని, సంపత్ అనుచరుడి పేరుతో నాగార్జున డైరీ యాజమాన్యాన్ని బెదిరించిన వారిపై కేసులు పెట్టారన్నారు. అనవసరంగా కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర నాయకుని ఆధారాలు లేకుండా నిందలు వేయరాదన్నారు. నిజానిజాలు పూర్తిగా తెలిసిన తర్వాత తప్పు ఉంటే పార్టీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారం రామచంద్రం ఎమ్మెస్పఫ్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, దళిత సంఘం నాయకులు రవి, రవితేజ, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వొడితల రాజేశ్వరరావుకి నివాళులు అర్పించిన తుమ్మనపల్లి సొసైటీ చైర్మన్ సుగుణాకర్ రెడ్డి

**జమ్మికుంట, జూలై24( ప్రజా జ్యోతి):**

మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వరరావు 13వ వర్ధంతి సందర్భంగా వారి మనుమడైన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో రాజేశ్వరరావు చిత్రపటానికి తుమ్మనపల్లి పిఎసిఎస్ చైర్మన్ సుగుణాకర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీగా, మాజీ ఎమ్మెల్యేగా హుజురాబాద్ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించరాని,ఆయన సేవలను హుజరాబాద్ ప్రాంత ప్రజలు ఎల్లప్పుడూ గుర్తించుకుంటారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

